బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

◆ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ ◆ జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఆమనగల్లు, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో, 9వ వార్డులో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని వాటిని కూడా అమలు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదంటే అతియోశక్తి కాదన్నారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్లాది రుపాయలను వెచ్చించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, అలాంటి నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీటీసీ కుమార్, అల్లాజీ, కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, సాయిలు, వెంకటయ్య, జహంగీర్, సతీశ్, ప్రసాద్, వెంకటేశ్, శివ, హనీఫ్, అక్బర్, అప్పర్, కృష్ణ, అల్లాజీ, మైసయ్య, వెంకటయ్య, సైదులు, గణేశ్, యాదయ్య, ఆనంద్, రాములు, రాము, ఇమ్మానియేల్, ప్రవీణ్, గోపి, శేఖర్, శివ, దేవేందర్, కృష్ణ, లాలయ్య, గణేశ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : 11వ వార్డులో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

ఆమనగల్లులో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ప్రసాద్

బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం

తలకొండపల్లి అక్టోబర్29: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని తెలంగాణలో సంక్షేమ పాలన అందాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలంయాదవ్, యాదయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఈఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకొని గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, మాజీ సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ యువజనవిభాగం మండల ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

కడ్తాల్, అక్టోబర్ 29: మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన రాజ్‌కుమార్, రాజేందర్‌యాదవ్, సుదర్శన్, సురేశ్, మహేశ్, రవితోపాటు మరో 30 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచులు సులోచన, లక్ష్మీనర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణయ్యయాదవ్, ఎంపీటీసీ గోపాల్, మంజుల, ప్రియ, ఉపసర్పంచులు గణేశ్, జైపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి, అక్టోబర్ 29: మండలంలోని పంజుగులకు చెందిన ముచ్చింతల నర్సింహకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.96వేల చెక్కును ఆదివారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. నర్సింహ అనారోగ్యంతో బాధపడుతూ.. వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు ఏలిసా, చెన్నకేశవులు, ఖాజా, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మాడ్గుల, అక్టోబర్ 29: మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్టబూస రామయ్య అకస్మాత్తుగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మాలతీకృష్ణారెడ్డి బృందం సభ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇర్విన్‌కు చెందిన బావుండ్లపల్లి నర్సమ్మ మృతిచెందగా.. సర్పంచ్ రాజమోని పుష్పలత రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు యాదయ్య, అక్షయ్‌రెడ్డి, యాదయ్య, శేఖర్, కిరణ్, వంశీ, అంజయ్య, వెంకటయ్యగౌడ్, యాదయ్యగౌడ్, శివరాజ్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాంతమ్మ పార్టీ మారలేదు

◆ సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగయ్య

కల్వకుర్తి, అక్టోబర్ 29: కల్వకుర్తి మండలం జీడిపల్లి సర్పంచ్ శాంతమ్మ బీఆర్ఎస్ మారలేదని కల్వకుర్తి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జంగయ్య చెప్పారు. ఆదివారం సాయంత్రం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీడిపల్లి గ్రామ సర్పంచ్ శాంతమ్మతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి కశిరెడ్డి నారాయణరెడ్డి జీడిపల్లిలో ప్రచారం చేస్తున్న క్రమంలో అక్కడికి వెళ్లిన శాంతమ్మ మెడలో కాంగ్రెస్ కండువా కప్పారని మండిపడ్డారు. కండువా కప్పి శాంతమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం చాలా దుర్మార్గమని దుయ్యబట్టారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేయడం, పార్టీలు మార్పించడం మంచి పద్ధతికాదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఎమ్మెల్యేగా నాలుగోసారి జైపాల్‌యాదవ్ గెలువబోతున్నారని జోస్యం చెప్పారు. శాంతమ్మ మాట్లాడుతూ.. నేను కేసీఆర్ అభిమానినని, కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నాయకత్వంలో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, సర్పంచులు సోమ్లా, రమేశ్, కృష్ణయ్య, ఖాజా, శంకర్, రోజా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగయ్య

వైన్ షాపులో చోరీ

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 29: కల్వకుర్తి పట్టణంలోని నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై కల్వకుర్తి వైన్స్ షాపులో శనివారం అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. కల్వకుర్తి వైన్స్ షాప్ రోజుమాదిరిగా శనివారం రాత్రి 10 గంటలకు మూసి వెళ్లగా.. అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు షాప్ షటర్ ధ్వంసం చేసి కౌంటర్‌లో ఉన్న చిల్లర నగదు దాదాపు రూ.2వేలు దోచుకెళ్లారు. ఆదివారం ఉదయం గమనించిన స్థానికులు షాప్ నిర్వాహకుడికి సమాచారం ఇవ్వడంతో పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరకుని సీసీ కెమెరాలో పరిశీలించారు.

క్రికెట్‌లో కొట్ర యువకుల సత్తా

వెల్దండ, అక్టోబర్ 29: మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన యువకులు క్రికెట్ టోర్నీలో సత్తా చాటారు. పదిరోజులుగా కల్వకుర్తి మండలం తుర్కపల్లిలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీలో కొట్ర గ్రామం నుంచి క్రికెట్ జట్టు పాల్గొని మొదటి నుంచి ఓటమి లేకుండా తమ ఆధిపత్యాన్ని కొసాగించుకుంటూ వచ్చారు. ఆదివారం జరిగిన ఫైనల్ హోరాహోరీ పోరులో సత్తా చాటిన కొట్ర క్రికెట్ టీం మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. నిర్వాహకులు నగదుతోపాటు షీల్డ్ అందజేశారు. దీంతో కొట్రలో క్రీడాకారులను పలువురు అభినందించారు. మరింతగా రాణించి గ్రామానికి మంచి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామపెద్దలు ఉన్నారు.

మొదటి బహుమతితో కొట్ర యువకులు

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించాలి

◆ గౌడ సంఘం మండలాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్

వెల్దండ, అక్టోబర్ 29: ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని గౌడ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ అన్నారు. మండలంలోని కొట్రలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆయన రూ.15వేలు అందజేశారు. అదేవిధంగా కొట్ర గ్రామానికి చెందిన బాదేపల్లి లక్ష్మయ్యగౌడ్ రూ.10వేలు నగదును కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ నిర్వాహకులు అభినందించారు. ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగరాజుగౌడ్, ఉడుతల వెంకటయ్యగౌడ్, అల్లాజీగౌడ్, సాయిలుగౌడ్, నాగయ్యగౌడ్, అంజయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, సాయిలుగౌడ్, మల్లేశ్‌గౌడ్ ఉన్నారు.

విరాళం అందజేస్తున్న మండలాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్